



# మన దునియా

Our News Our World

RNI Number TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

సంప్రదించండి...

9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 256 | మే 14 గురువారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


## పది అడుగుల గది... పది రేట్ల సామ్రాజ్యం

### మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు..?








- కుర్చీలు..టేబుళ్లు.. ఫుడ్ సర్వింగ్ తో యథేచ్ఛగా దందా
- పర్మిట్ రూంల పేరిట జిల్లాలో అక్రమాల జాతర
- కళ్లముందే బహిరంగంగా అక్రమ దందా
- నిబంధనలను నీరుగారుస్తున్న వైన్స్ నిర్వాహకులు
- పర్మిట్ రూంలా..? పర్మనెంట్ బార్‌లా..?
- అధికారులు..?







**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

నిజామాబాద్ జిల్లా జిల్లాలో పర్మిట్ రూంల పేరిట సాగుతున్న అక్రమ దందాలపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి.ప్రభుత్వ నిబంధనలను నీరుగారుస్తూ వైన్స్ నిర్వాహకులు పర్మిట్ రూంలను బార్ అండ్ రెస్టా రెంట్లను తలపించేలా యథేచ్ఛగా వ్యాపారం నిర్వ హిస్తున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువె త్తుతున్నాయి. జిల్లా కేంద్రంతోపాటు మండల కేంద్రాల్లోనూ బహిరంగంగానే నిబంధనల ఉల్లంఘ నలు జరుగుతున్నా చర్యలు తీసుకోకపోవడం వెనుక మామూళ్ల వ్యవహారమే కారణమన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. వేల్పూర్ మండలం పచ్చల నడుకుడా బెల్ట్ షాప్, సెట్టింగ్ నిబంధనకు విరుద్ధంగా రోడ్డు పక్కన ఉండటంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొట్టినట్టు. ప్రజలనుకుంటున్నారు.

**కుర్చీలు..టేబుళ్లు..**

**ఫుడ్ సర్వింగ్ తో యథేచ్ఛగా దందా**

ప్రభుత్వం మద్యం ప్రియుల కోసం పరిమిత నిబంధ నలతో పర్మిట్ రూంలకు అనుమతులు ఇచ్చింది. వైన్స్ దుకాణానికి ఆనుకొని చిన్న గదిలో మాత్రమే నిర్వహించాలి. కేవలం నిలబడి మద్యం సేవించి వెళ్లేలా మాత్రమే ఉండాలి. కుర్చీలు, టేబుళ్లు ఏర్పా టు చేయరాదు.ప్యాకేజ్డ్ ఫుడ్ ఐటమ్స్ తప్ప ఇతర ఆహార పదార్థాలు విక్రయించడానికి అనుమతి లేదు. వెజ్, నాన్వెజ్ వంటలు పూర్తిగా నిషేధం. అయితే జిల్లాలో పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారిపోయిం దన్న విమర్శలు ఉన్నాయి. వైన్స్ నిర్వాహకులు పర్మిట్ రూంల పేరిట భారీ హాళ్లు, ఓపెన్ సెటప్లు, ప్రత్యేక కిచెన్లు ఏర్పాటు చేసి ఫుల్ ఫ్లెడ్జ్ బిజినెస్ నిర్వ హిస్తున్నారు. టేబుళ్లు, కుర్చీలతో కూర్చునే ఏర్పాట్లు చేసి గంటల తరబడి మద్యం సేవించేలా వాతావ రణం కల్పిస్తున్నారు.జిల్లా కేంద్రంతోపాటు పలు

**పర్మిట్ రూంలా..? పర్మనెంట్ బార్లా..?**

**మోపాల్:**

మండలాల్లో ఇదే తరహా దందా బహిరంగంగానే సాగుతోంది.బాకు వెళ్తే ఖర్చు పెరుగుతుందని భావించి పర్మిట్ గదులకు వెళ్లే వారి సంఖ్య పెరుగు తోంది. నిబంధనల ప్రకారం చిప్స్, పల్లీలు, కారా వంటి ప్యాకెట్లు మాత్రమే విక్రయించాలి. కానీ ప్రస్తుతం అనేక

(మిగతా 2వ పేజీలో..)

---

## బండి సంజయ్ కుమారుడు దేశం దాటి పోకుండా తెలంగాణ పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేయాలి

### ప్రధాని సభలో బండి సంజయ్.. ప్రజల్లోకి తప్పుడు సంకేతం వెళ్లిందన్న కవిత

**మన దునియా,హైదరాబాద్,మే13**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకు వచ్చి పొదుపు సూత్రాలు చెప్పారని.. డబ్బులు మాత్రం ఏపీకి ఇచ్చారని తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యానించారు. బుధవారం మీడియాతో కవిత మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుటుంబ సభ్యులు ఆరోపణలు ఎదుర్కొంటున్నారని.. ప్రధాని సభా వేదికను బండి సంజయ్ పంచుకోకుంటే బాగుండేదని అన్నారు. ప్రధాని పర్యటనలో కేంద్ర మంత్రి పాల్గొనడం వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతం వెళ్లిందన్నారు.బండి సంజయ్ కుమారుడు దేశం దాటి పోకుండా తెలంగాణ పోలీసులు లుకౌట్ నోటీసులు

(మిగతా 2వ పేజీలో..)



---

## ఆయన్ను చూసి నేర్చుకోండి... ప్రధాని మోదీని ఆకాశానికెత్తేసిన నార్వే దినపత్రిక

2

- ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపించిన నార్వే ప్రముఖ వార్తాపత్రిక
- మోదీని చూసి నార్డిక్ దేశాల ప్రధానులు నేర్చుకోవాలని సూచన
- భారత్ ఆర్థిక, హరిత వృద్ధి విధానాలను కొనియాడిన కథనం

మోదీకి 70 శాతం



---

## తెలంగాణలో ఉబెర్ భారీ విస్తరణ.. సీఎం రేవంత్‌తో సీఈవో భేటీలో కీలక చర్చలు

- సీఎం రేవంత్ రెడ్డితో ఉబెర్ సీఈవో దారా ఖోస్రోషాహి భేటీ
- హైదరాబాద్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విస్తరణకు ఉబెర్ నిర్ణయం
- పార్కింగ్ రంగంలోకి రావాలని ఉబెర్‌కు సీఎం రేవంత్ సూచన
- భారత్ ఫ్యూచర్ సిటీలో కార్పొరేట్ ఆఫీస్ ఏర్పాటుపై ఉబెర్ ఆసక్తి



(మిగతా 2వ పేజీలో..)

---

## బలపరీక్షలో నెగ్గిన తమిళనాడు సీఎం విజయ్

**మన దునియా,తమిళనాడు:మే 13**

తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ తన బలాన్ని నిరూపించుకున్నారు. నేడు జరిగిన బలపరీక్షలో 144 మంది ఎమ్మెల్యేలు అధికార టీవీకే పార్టీకి అనుకూలంగా ఓటు వేశారు. మరో 22 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. ఐదుగురు ఎమ్మెల్యేలు తటస్థంగా ఉన్నారు. ఈ సందర్భంగా మూజువాణి ఓటుకు బదులుగా స్పీకర్ సభలో ఒక్కో సభ్యుడి మద్దతు గురించి అడిగి తెలుసుకుని వారి ఓటును నమోదు చేసుకున్నారు. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు, వీసీకే, ఐయూఎమ్ఎల్ పార్టీల ఎమ్మెల్యేలు టీవీకేకు అనుకూలంగా ఓటు వేశారు. అన్నాడీఎంకేకు చెందిన పలువురు రెబెల్ ఎమ్మెల్యేలూ విజయ్‌కు మద్దతుగా నిలిచారు. ఇక డీఎంకే ఈ విశ్వాసపరీక్షను బహిష్కరించింది. పార్టీకి

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# బలపరీక్షలో నెగ్గిన తమిళనాడు సీఎం విజయ్

(మొదటి పేజీ తరువాయి)

చెందిన 59 మంది ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. దీంతో, సభలో సభ్యుల సంఖ్య తగ్గి మ్యాజిక్ మార్కులో కూడా ఆ మేరకు కోత పడింది. ఈ క్రమంలో బలపరీక్షలో సీఎం విజయ్ సులువుగా నెగ్గారు. ఈ సందర్భంగా సీఎం విజయ్ ప్రసంగిస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వంలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ప్రజలను నమ్ముకునే ఎన్నికల బరిలోకి దిగామని గుర్తు చేసుకున్నారు. అన్ని వర్గాలకు తమపై నమ్మకం ఉందని అన్నారు. తమను గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇక టీవీకేకు మద్దతిచ్చిన అన్నాడీఎంకే రెబెల్ ఎమ్మెల్యేల తరపున సీనియర్ నేత వేలుమణి మాట్లాడుతూ తాము ఎలాంటి మంత్రి పదవులనూ ఆశించట్లేదని అన్నారు. ప్రలోభాలు చూపించి మద్దతు కూడగట్టాల్సిన అవసరం తమకు లేదని సీఎం విజయ్ ఈ సందర్భంగా బదులిచ్చారు. మరోవైపు, ప్రతిపక్ష డీఎంకే నేత ఉదయనిధి కీలక వ్యాఖ్యలు చేశారు. విజయ్‌ను రాష్ట్రంలో మెజారిటీ ప్రజలు తిరస్కరించారని అన్నారు. విశ్వాసపరీక్ష సందర్భంగా అన్నాడీఎంకే మద్దతును కొనుగోలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. ఇప్పటివరకూ డీఎంకే అమలు చేసిన పథకాలను కొనసాగించాలని కూడా డిమాండ్ చేశారు..

# ఆయన్ను చూసి నేర్చుకోండి... ప్రధాని మోదీని ఆకాశానికెత్తేసిన నార్వే దినపత్రిక

(మొదటి పేజీ తరువాయి)

ప్రజామోదం ఉందని, యూరప్ నేతలకు ఇది జరగని పని అని వ్యాఖ్య

భారత ప్రధాని నరేంద్ర మోదీపై నార్వేకు చెందిన ప్రముఖ ఆర్థిక దినపత్రిక 'డాగెన్స్ నారింగ్స్‌లివ్' (డీఎన్) ప్రశంసల వర్షం కురిపించింది. మోదీని "ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన రాజకీయ నాయకుడు" అని అభివర్ణించిన ఆ పత్రిక, నార్డిక్ దేశాల ప్రధానులు ఆయన నుంచి ఎంతో నేర్చుకోవాలని సూచిస్తూ ఒక ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. మే 18న ప్రధాని మోదీ నార్వే పర్యటనకు రానున్న నేపథ్యంలో ఈ కథనం వెలువడటం ప్రాధాన్యం సంతరించుకుంది.నార్డిక్ దేశాల ప్రధానులకు కనీసం 30 శాతం ప్రజామోదం కూడా దక్కడం లేదని, కానీ మోదీకి సుమారు 70 శాతం ప్రజామోదం ఉందని ఆ కథనం పేర్కొంది. "ఏ పెద్ద దేశంలోనూ ఏ నాయకుడికీ స్వదేశంలో మోదీ అంతటి జనాదరణ లేదు. ఆయన మళ్లీ పోటీ చేస్తే కచ్చితంగా గెలుస్తారు. ఇది యూరప్ నేతలకు అందని కల" అని వ్యాఖ్యానించింది. మోదీ విజయం వెనుక వేగవంతమైన ఆర్థికాభివృద్ధి, బలమైన భావజాలం, ప్రపంచంలోనే అత్యంత పటిష్టమైన రాజకీయ పార్టీ, ఆయన స్ఫూర్తిదాయక జీవిత ప్రస్థానం ఉన్నాయని విశ్లేషించింది.సాధారణ కుటుంబం నుంచి వచ్చి, ఉన్నతస్థాయికి ఎదిగిన మోదీ ప్రస్థానం అరుదైనదని, ఈ విషయంలో ఆయనను నార్వే మాజీ ప్రధాని ఐనార్ గెర్హార్డ్‌సెన్‌తో పోల్చింది. ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ 7 శాతం వృద్ధితో చైనాను మించి దూసుకెళ్తోందని, 2050 నాటికి ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అంచనా వేసింది. పర్యావరణ హిత వృద్ధిలోనూ భారత్ ముందుందని, సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిలో మూడో స్థానంలో ఉందని గుర్తుచేసింది.బీజేపీ పాలనలో మత ఘర్షణలు పెరిగాయన్న విమర్శలను కూడా ఈ కథనం తోసిపుచ్చింది. కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువ హింసాత్మక ఘటనలు జరిగాయని, పొరుగు దేశాల నుంచి లక్షలాది మంది ముస్లింలు భారత్‌కు వలస వస్తున్నారని, కానీ భారత్ నుంచి వెళ్లడం లేదని పేర్కొంది. నియమాల ఆధారిత ప్రపంచం కోసం నార్వేకు భారత్ వంటి మిత్రదేశాలు అవసరమని, భారత్‌కు నీతులు చెప్పడం మాని, ఆ దేశం నుంచి నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలని ఆ పత్రిక తన కథనాన్ని ముగించింది.

# అమెరికా 51వ రాష్ట్రంగా వెనెజువెలా... ట్రంప్ పోస్టుతో దుమారం

### ట్రంప్ పోస్టును ఖండించిన వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షుడు డెల్సీ రోడ్రిగ్జ్

### ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో మార్కో రుబియో ప్రయాణిస్తున్నట్లు పోస్టు

### చైనా అధ్యక్షుడితో సమావేశానికి ముందు పోస్టుపై చర్చ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం వెనెజువెలాను అమెరికాలోని 51వ రాష్ట్రంగా పేర్కొంటూ ఒక గ్రాఫిక్ ఫొటోను సామాజిక మాధ్యమంలో పంచుకున్నారు. ఈ పోస్టు తీవ్ర దుమారం రేపింది. ట్రంప్ పోస్టును వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షుడు డెల్సీ రోడ్రిగ్జ్ తీవ్రంగా ఖండించారు.వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా నిర్బంధించిన సమయంలో ఆయన నైట్ ట్రాక్ సూట్‌ను ధరించారు. ఆ సూట్‌ను పోలిన ట్రాక్ సూట్‌ను ధరించి, ఎయిర్ ఫోర్స్ వన్‌లో విమానంలో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ప్రయాణిస్తున్నట్లు కూడా ఈ పోస్టు ఉంది.డొనాల్డ్ ట్రంప్ చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో సమావేశమయ్యేందుకు చైనాకు వెళ్లనున్న సమయంలో, సామాజిక మాధ్యమంలో ఈ పోస్టు పెట్టడం చర్చకు దారి తీసింది. వైట్ హౌస్ కూడా ఈ ఫొటోలను తన ఎక్స్ ఖాతాలో విడుదల చేసింది. వెనెజువెలాను తమ దేశంలోని కొత్త రాష్ట్రంగా పరిగణించాలని భావిస్తున్నట్లు ఇటీవల ఫాక్స్ న్యూస్‌తో ట్రంప్ పేర్కొన్నారు.



# బండి సంజయ్ కుమారుడు దేశం దాటి పోకుండా తెలంగాణ పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేయాలి

జారీ చేయాలని కవిత అన్నారు. బండి సంజయ్ కుమారుడు తప్పు చేసినట్లు రుజువు అయితే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆడపిల్ల జీవితం నాశనం అయ్యే విధంగా సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్ చేసిన వారిని అరెస్ట్ చేయాలని.. సోషల్ మీడియా అకౌంట్స్ బ్లాక్ చేయాలన్నారు. బాధితురాలి వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేయాల్సిన అత్యుత్సాహం బీఆర్ఎస్ పార్టీకి ఎందుకని ప్రశ్నించారు.బీసీ రిజర్వేషన్లపై ప్రధాని మోదీ మాట్లాడలేదని టీఆర్ఎస్ అధ్యక్షురాలు అన్నారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇవ్వాలన్నారు. పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా కోసం కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయాలన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు పోలవరం పూర్తి చేయాలని కేంద్ర మంత్రిని కలిశారని.. పోలవరం ప్రాజెక్ట్‌ను 5 సార్లు సందర్శించారని తెలిపారు. కానీ తెలంగాణ సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఒక్కసారి కూడా పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు వెళ్లలేదని విమర్శించారు. ఏపీ నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటోందన్నారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే వాటర్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. చెక్ డ్యామ్‌లు కట్టి నీటి వనరులను సద్వినియోగం చేస్తామని తెలిపారు. ప్రధాని పర్యటనపై బీఆర్ఎస్ ఒక్క మాట మాట్లాడలేదని విమర్శించారు.కులగణనలో ఓబీసీ కాలమ్ పెట్టాలని కవిత డిమాండ్ చేశారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించడానికి దేశం మొత్తం తిరుగుతామని చెప్పారు. పోలవరం, బనకచర్లపై రిట్ పిటిషన్ వేయనున్నట్లు కవిత తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసి వినతి పత్రం ఇస్తామన్నారు. నీట్ లాంటి జాతీయ పరీక్ష పేపర్ల లీక్ ఘటన అంశాన్ని కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడుకోవద్దని హెచ్చరించారు. టీఆర్ఎస్ జెండా పండుగలో తాను పాల్గొంటానని తెలిపారు. తెలంగాణ రాజకీయ శూన్యతను భర్తీ చేయడానికి తెలంగాణ రక్షణ సేన పుట్టిందని కవిత పేర్కొన్నారు..

# పది అడుగుల గది... పది రెట్లు సామ్రాజ్యం

పర్మిట్ రూంలలో మటన్, చికెన్, ఫిష్, ఎగ్ వంటి నాన్వెజ్ ఐటమ్స్తోటు పూర్తి స్థాయి ఫుడ్ ను అందిస్తున్నారు. కొన్నిచోట్ల ప్రత్యేక వంటగదులు ఏర్పాటు చేసి ఆర్డర్ మేరకు ఫుడ్ తయారు చేస్తున్నారు. బార్ అండ్ రెస్టారెంట్లలో ఉండే విధంగానే ప్లేట్లు, సర్వింగ్లు, స్పెషల్ ఐటమ్స్ తో మందుబాబులను ఆకర్షిస్తున్నారు. వారి అభిరుచి మేరకు అక్కడే అన్ని రకాల వంటకాలు వండి వారుస్తున్నారు. దాంతో పర్మిట్ గదులకు మరింత డిమాండ్ పెరిగింది. తక్కువ ధరలకు ఫుడ్ అందుబాటులో ఉండడంతో యువత ఎక్కువగా ఆక ర్షితులవుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎటువంటి తనిఖీలు లేకపోవడంతో నాసిరకం ఆహారం విక్రయిస్తున్నారన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. మద్యం సేవించే వారికి ఏ ఆహారం ఇస్తున్నారు..? పరిశుభ్రత ఉందా..? అనే విషయాలను పరిశీలించే యంత్రాంగమే కనిపిం చడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

**పది అడుగుల గది... పది రెట్లు అక్రమ సామ్రాజ్యం**

నిబంధనల ప్రకారం 10ఇ10 అడుగుల పరిమితిలో ఉండాల్సిన పర్మిట్ గదులు ప్రస్తుతం పదింతలు విస్తరించిపోయాయి. పెద్ద పెద్ద షెడ్లు, తాత్కాలిక సెటప్లు, ఓపెన్ సిట్టింగ్ ఏర్పాట్లతో మినీ బార్లను తలపించేలా నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా జాతీయ రహదారి వెంట ఉన్న వైన్స్‌కు హైవేకు కొంత దూరంలో ఏర్పాటు చేసుకోవాలనే నిబంధనలు ఉండటంతో అదే నిర్వాహకులకు వరంగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెద్ద పెద్ద స్థలాలు లీజుకు తీసుకుని తడకలు, షెడ్లతో పర్మిట్ గదులను విస్తరించి భారీ స్థాయిలో హైటెక్ వ్యాపా రం నిర్వహిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. జిల్లా కేంద్రంతోపాటు ఆర్మూర్, బోధన్ నవిపేట్ కామారెడ్డి జిల్లా, కమ్మర్పల్లి, హైవే పక్కన మండలాల్లోనూ ఇదే తరహా దృశ్యా లు కనిపిస్తున్నాయి. అలాగే 21 ఏళ్ల లోపు వారికి పర్మిట్ రూంల్లో ప్రవేశం లేదు. కానీ జిల్లాలోని పలు ప్రాంతాల్లో విద్యార్థులు, యువకులు స్వేచ్ఛగాపర్మిట్ రూంలలోకి వెళ్లి మద్యం సేవిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. వయసుతో సంబంధం లేకుండా మద్యం విక్రయాలు జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో యువత మద్యానికి బానిసవు తోందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

**మామూళ్ల మాయలో చర్యలు శూన్యం..?**

నిబంధనలు ఉల్లంఘిస్తూ కళ్లముందే అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్న వైన్స్ నిర్మహకులపై చర్యలు తీసుకోకుండా ఎక్సైజ్ శాఖ అధికారులు నెలనెలా మామూళ్లు తీసుకొని సహకరిస్తున్నారన్న ప్రచారం జిల్లాలో జోరుగా సాగుతోంది. ఇదే అదనుగా భావి స్తున్న వైన్స్ నిర్వాహకులు తమ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. జిల్లా కేంద్రంతోపాటు మండలా ల్లోనూ బహిరంగంగా అక్రమాలు సాగుతున్నా ఒక్కచోట కూడా కఠిన చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. సాధారణంగా చిన్న చిన్న ఉల్లంఘనలపై కేసులు నమోదు చేసే అధికారులు పర్మిట్ రూంల పేరిట సాగుతున్న భారీ అక్రమాలను మాత్రం పట్టించుకోకపోవడంపై అను మానాలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ సెటప్లు, నిబంధనలకు విరుద్ధంగా ఫుడ్ విక్రయాలు, కూర్చునే ఏర్పాట్లు, యువతకు మద్యం విక్రయాలు బహిరంగంగానే జరుగుతున్నా చర్యలు లేకపోవడం వెనుక పెద్ద ఎత్తున ముడుపులు అందుతున్నాయన్న

**చర్చ జిల్లాలో జోరుగా సాగుతోంది.**

**ఉన్నతాధికారులు స్పందిస్తారా..?**

పర్మిట్ రూంలపై నిరంతర తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ శాఖ ప్రస్తుతం మౌన ప్రేక్షక పాత్ర పోషిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా కేంద్రంతోపాటు మండలాల్లోనూ బహిరం గంగా సాగుతున్న అక్రమాలపై ఇప్పటికైనా ఉన్నతా ధికారులు స్పందించి ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పర్మిట్ రూంల పేరిట సాగుతున్న అక్రమ దందాలపై సమగ్ర విచారణ జరిపి నిబంధనలు ఉల్లంఘిస్తున్న నిర్వాహకులతోపా టు వారికి అండగా నిలుస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణలో ఉబెర్ భారీ విస్తరణ.. సీఎం రేవంత్‌తో సీఈవో భేటీలో కీలక చర్చలు

ప్రముఖ క్యాబ్ సేవల సంస్థ ఉబెర్ తెలంగాణలో తమ కార్యకలాపాలను భారీగా విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ మేరకు ఉబెర్ సీఈవో దారా ఖోస్రోషాహి నేతృత్వంలోని ప్రతినిధి బృందం బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న సీఎం నివాసంలో జరిగిన ఈ భేటీలో రాష్ట్రంలో కంపెనీ విస్తరణ, నగరాల్లో పార్కింగ్ సమస్యలు, రాబోయే భారత్ ఫ్యూచర్ సిటీలో అవకాశాలపై కీలక చర్చలు జరిపారు.హైదరాబాద్‌లో తమ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)ను విస్తరిస్తున్నట్లు ఈ సందర్భంగా సీఎంకు దారా ఖోస్రోషాహి తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన మొట్టమొదటి సీఓఈ ఇదేనని, ప్రస్తుతం ఇక్కడ 600 మంది ఇంజనీర్లు పనిచేస్తున్నారని, భవిష్యత్తులో దీనిని మరింతగా పెంచనున్నామని వివరించారు.ఈ సందర్భంగా నగరాల్లో, ముఖ్యంగా మెట్రో స్టేషన్ల వద్ద ఎదురవుతున్న పార్కింగ్ ఇబ్బందులను సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. ఈవీ ఛార్జింగ్ స్టేషన్లతో కూడిన మల్టీ-లెవల్ పార్కింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉబెర్‌కు సూచించారు. పట్టణ రద్దీని తగ్గించేందుకు పార్కింగ్ నిర్వహణ రంగంలోకి ప్రవేశించే అవకాశాలపై అధ్యయనం చేయాలని కోరారు. సీఎం ప్రతిపాదనపై ఉబెర్ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. దీనిపై సమగ్రంగా అధ్యయనం చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న 30,000 ఎకరాల భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు గురించి సీఎం వారికి వివరించారు. ప్రపంచంలోని ప్రముఖ కంపెనీలను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుపై ఆసక్తి చూపిన దారా ఖోస్రోషాహి, అక్కడ తమ కార్పొరేట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, తమ భవిష్యత్ విస్తరణకు ప్రభుత్వ సహకారం కావాలని కోరారు.ఈ సమావేశంలో ఉబెర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మధు కన్నన్, ఉబెర్ ఇండియా ప్రెసిడెంట్ ప్రభ్‌జీత్ సింగ్, సీటీఓ ప్రవీణ్ నిప్పల్లి నాగ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వారం రోజుల భారత పర్యటనలో భాగంగా ఖోస్రోషాహి పలువురు కేంద్ర, రాష్ట్ర నాయకులతో మొబిలిటీ, టెక్నాలజీ, పెట్టుబడులపై చర్చిస్తున్నారు. కాగా, పార్కింగ్ ప్రాజెక్టులు, కొత్త కార్పొరేట్ ఆఫీస్ ఏర్పాటుకు సంబంధించి నిర్దిష్ట కాలపరిమితులను ప్రకటించనప్పటికీ, తెలంగాణలో పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఇరు పక్షాలు అంగీకరించాయి.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# బండి భగీరథ్‌ను తప్పించే అవసరం మాకు లేదు: మహేశ్ కుమార్ గౌడ్

**మన దునియా,హైదరాబాద్,మే 13**

పోక్సో కేసులో ఆరోపణలు రాగానే అరెస్ట్ చేయాలని.. చట్టం ప్రకారం నడుచుకోకపోతే ఇబ్బందులు తప్పవని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను తప్పకుండా అరెస్ట్ చేస్తారని తెలిపారు. బండి సంజయ్ కొడుకు పరారీలో ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిఖార్సైన కాంగ్రెస్ లీడర్ అని చెప్పుకొచ్చారు. బండి సంజయ్ కుమారుడి కేసులో ఎలాంటి జాప్యం లేదని వెల్లడించారు. పోక్సో చట్టం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బండి భగీరథ్‌ను తప్పించే అవసరం తమకు లేదన్నారు. భగీరథ్ విదేశాలకు వెళ్లారని అనుకోవడం లేదని అన్నారు.మోదీని ప్రధాన మంత్రిగా మాత్రమే చూస్తామని పీసీసీ చీఫ్ అన్నారు. ప్రధాని మోదీ ఏదో ఇస్తారని అనుకుంటే ఏమీ ఇవ్వలేదని విమర్శించారు. బీజేపీలో అంతర్గత కుమ్ములాటలు ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ కంటే బీజేపీలో ఎక్కువ గ్రూపు తగాదాలు ఉన్నాయన్నారు. బండి భగీరథ్ కేసులో బాధితురాలికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వెనుకంజ వేయదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో విజయలక్ష్మికి మహిళా కమిషన్ చైర్మన్ పదవి ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు. ఎవరికి వారు తెలంగాణ జాతిపిత అనుకుంటే ఎలా.. జాతిపిత అనే బిరుదు ప్రజలు ఇవ్వాలన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ ఉద్యమంలో మొదటి నుంచి ఉన్నారని..



కవిత, కేటీఆర్ తర్వాత వచ్చారని తెలిపారు. తెలంగాణలో ఎస్ ఐ ఆర్ తో అక్రమాలు చేయాలని బీజేపీ చూస్తోందని ఆరోపించారు. ఎవరి ఓటును వాళ్లు కాపాడుకోవాలని సూచించారు. మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌజ్‌కు పరిమితమై వ్యక్తిగత జీవితానికి అలవాటు పడ్డారన్నారు. రాష్ట్రంలో గతం కంటే ఈసారి ఎక్కువగా పంట దిగుబడి వచ్చిందని మహేశ్ అన్నారు. ధాన్యం కొనుగోలు జరుగుతోందని.. ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. గత ప్రభుత్వం చేస్తున్న అప్పులు తీర్చుతూనే అభివృద్ధి చేస్తున్నామన్నారు. బెంగాల్‌లో బీజేపీ ప్రజాస్వామ్యబద్ధంగా గెలవలేదని మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు..

# శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మరియు నూతన దేవాలయ ప్రారంభోత్సవం





**పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు**

**ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**మాజీ మంత్రులు మహమూద్ ఆలీ,శ్రీనివాస్ గౌడ్,**

**మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్,జైపాల్ యాదవ్,నరేందర్ రెడ్డి**

**మన దునియా నందిగామ,చెగూర్:మే13**

నందిగామ మండలం చెగూర్ గ్రామంలో జరుగుతున్న శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మరియు నూతన దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారితో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మహమూద్ ఆలీ,శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్,జైపాల్ యాదవ్,నరేందర్ రెడ్డి,మాజీ చేగుర్ మాజీ సర్పంచ్ మామిళ సంతోష విట్టల్,బీఆర్ఎస్ నాయకులు సత్య నారాయణ, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# రాత్రి వేళ రోడ్డుపై ఒంటరిగా నిలబడి.. వెళ్తున్న వాళ్లను చూపులతో ఆపేస్తుంది ఆమె.

**మన దునియా,నిజామాబాద్:మే 13**

మాటల్లో మాయ కలిపి దగ్గరకు రప్పిస్తుంది. బేరసారాలు మొదలవుతాయి. డీల్ సెట్ అయితే వాళ్లతో కలిసి వెళ్తుంది. అంతా సైలెంట్‌గా జరుగుతున్నట్టు కనిపించినా.. అసలు కథ అక్కడి నుంచే మొదలవుతుంది. ఆమె వెళ్లిన కొద్దిసేపటికే ఎక్కడి నుంచో భర్త ఎంట్రీ ఇస్తాడు. ఇద్దరినీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్టు హంగామా చేస్తాడు. “నా భార్యతో ఎలా వచ్చావ్..?” అంటూ గొడవ మొదలెడతాడు. ఇదే సమయంలో ప్లాన్ ప్రకారం భార్య కూడా ప్లేటు ఫిరాయిస్తుంది. “నాపై అత్యాచారం చేయడానికి ప్రయత్నించాడు” అంటూ అరుపులు మొదలుపెడుతుంది. ఒక్కసారిగా షాక్‌కు గురైన వ్యక్తి ఏం జరిగిందో అర్థం కాక తడబడిపోతాడు.అక్కడి నుంచే అసలు బ్లాక్‌మెయిల్ స్టార్ట్. “పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్తాం.. రేప్ కేసు పెడతాం” అంటూ భయపెడుతూ డబ్బులు డిమాండ్ చేస్తారు దంపతులు. పరువు పోతుందనే భయంతో.. కేసుల్లో ఇరుక్కుపోతామనే టెన్షన్‌తో బాధితులు గత్యంతరం లేక డబ్బులు ఇచ్చి అక్కడి నుంచి వెళ్లిపోతున్నారు.ఇలా గత 15 రోజులుగా నిజామాబాద్‌లో ఈ జంట హనీ ట్రాప్ దందా నడిపిస్తున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి. వరుస ఫిర్యాదులు రావడంతో పోలీసులు రంగంలోకి దిగారు. సీక్రెట్ నిఘా పెట్టి.. దంపతుల కదలికలను గమనించారు. చివరకు వాళ్ల ప్లాన్‌ను రెడ్ హ్యాండెడ్‌గా క్యాప్చర్ చేసినట్టు సమాచారం.ఇంకా షాకింగ్ విషయం ఏంటంటే.. ఈ దంపతుల దగ్గర ఓ కత్తి కూడా పోలీసులు గుర్తించారు. ఎవరైనా ఎదురుతిరిగినా.. డబ్బు ఇవ్వడానికి నిరాకరించినా బెదిరించేందుకు దాన్ని ఉపయోగించాలని ప్లాన్ చేసినట్టు విచారణలో బయటపడింది. చివరికి డబ్బులు కోసం భార్యే ఎరగా వేశాడు ఈ ప్రబుద్ధుడు.. ఇలాంటి ఖతర్నాక్ కంత్రీలతో జర జాగ్రత్త...



ఆమె రాత్రిపూట రేటు మాట్లాడుకుని పక్కనున్న పొదల్లోకి తీసుకెళ్తుంది.. కాసేపటికి..

## బండి భగీరథ్ కేసులో కీలక మలుపు

**పోక్సో కేసులో కఠిన సెక్షన్లు జోడింపు.. నోటీసులు జారీ చేసిన పోలీసులు**

**మన దునియా,హైదరాబాద్,మే 13**




కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బాధిత బాలికపై తీవ్రమైన లైంగిక దాడి జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో పోలీసులు కేసులో మరింత కఠినమైన సెక్షన్లు చేర్చారు.ఇప్పటికే బీఎన్ఎస్ సెక్షన్ 74, 75తో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 11 రెడ్‌విత్ 12 కింద కేసు నమోదు కాగా.. తాజాగా బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా పోక్సో చట్టంలోని సెక్షన్ 5(ఎల్) రెడ్‌విత్ 6ను అదనంగా జోడించారు.ఈ కేసులో నేడు విచారణకు హాజరుకావాలని పోలీసులు భగీరథ్‌కు నోటీసులు జారీ చేశారు. అయితే కేసు నమోదైనప్పటి నుంచి ఆయన అందుబాటులో లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. పలుమార్లు ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించినా స్విచ్ ఆఫ్‌లో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. భగీరథ్ ఫోన్ చివరి లొకేషన్ ఆధారంగా కరీంనగర్ జ్యోతినగర్‌లోని ఆయన మేనమామ, వైద్యుడు సీహెచ్ వంశీకృష్ణ నివాసానికి పోలీసులు వెళ్లగా.. అక్కడ ఆయన లేరని కుటుంబ సభ్యులు తెలిపారు.

## పోలీసుల విచారణకు హాజరుకాని బండి భగీరథ్

**మన దునియా,హైదరాబాద్,మే 13**




కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్.. పోలీసుల విచారణకు గైర్హాజరయ్యారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయ్యింది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ఈ కేసును విచారిస్తోంది. ఇందులో భాగంగా విచారణకు రావాల్సిందిగా భగీరథ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు పోలీసుల ముందు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే సమయం గడిచినప్పటికీ భగీరథ్.. పోలీసుల విచారణకు హాజరుకాలేదు. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో పలు సెక్షన్లను పోలీసులు జోడించారు. దీచీా బి ఎన్ ఎస్74,75 తో పాటు సెక్షన్ 5 (అ) రెడ్ విత్ 6 కింద కేసులు నమోదు చేశారు. బాధితురాలి నుంచి రెండో సారి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. తాజాగా నిందితుడిపై తీవ్రమైన లైంగిక దాడి, ముందుగా ప్లాన్ చేసి లైంగిక చర్యలకు పాల్పడినట్లు సెక్షన్ 5 (అ)ను కూడా పోలీసులు జతపరిచారు. మరోవైపు ముందస్తు బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టులో బండి భగీరథ్ పిటిషన్ వేశారు. రేపు(గురువారం) ఈ పిటిషన్‌పై హైకోర్టు వెకేషన్ బెంచ్ విచారణ చేయనుంది...

## హిందువులను అవమానించిన ఆలీ.. ఇండస్ట్రీ నుంచి బ్యాన్ చేయాలి

**మన దునియా,హైదరాబాద్:మే 13**

ఈమధ్యకాలంలో సినీ నటులు సినిమాలు ఉన్నా లేకున్నా యాడ్స్ చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నారు. స్టార్ హీరోస్ దగ్గరనుంచి ఇన్ఫ్లుయెన్సర్స్ వరకు అందరూ వాణిజ్య ప్రకటనలు చేస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నారు. అసలు ఆ ప్రోడక్ట్ ఏంటి.. ? అది నిజమా కాదా.. ప్రజలను మోసం చేస్తున్నామా ఇలాంటివేమీ ఆలోచించకుండా చిక్కుల్లో పడుతున్నారు. ఇంకొంతమంది యాడ్స్ చేసే ముందు స్క్రిప్ట్ ఎలా ఉంది.. ? వివాదమేమైనా అవుతుందా.. ? అనేది ఆలోచించకుండా డబ్బుకోసం చేసేసి ఆ తరువాత ఇబ్బందుల్లో పడుతున్నారు. తాజాగా కమెడియన్ ఆలీ కూడా అలాగే ఇబ్బందుల్లో పడ్డాడు.తాజా సినిమా గతకొంతకాలంగా ఘర్ మ్యాజిక్ సోప్ కి సంబంధించిన యాడ్స్ సోషల్ మీడియాను షేక చేస్తున్నాయి. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా హీరోలు, హీరోయిన్లు ఈ ఘర్ సోప్ గురించి యాడ్స్ మీద యాడ్స్ చేస్తున్నారు. ఒక్కసారి రుద్దితే నల్లగా ఉన్నవారు కూడా తెల్లగా మారిపోతారని, ఒక్కసారి వాడి చూడండి అంటూ ప్రకటనలు ఇచ్చేస్తున్నారు. అలా చెప్పినా ఎవరికీ అభ్యంతరం ఉండేది కాదు.. కానీ, ఆలీ ఈ సోప్ కి ఎలివేషన్ ఇవ్వడానికి లక్ష్మీస్తోత్రంను వాడి హిందువుల మనోభావాలను దెబ్బతీశాడు. తెలుగు సినిమా దేవుడు చేసిన మనుషులు సినిమాలో ఆలీ.. లక్ష్మీదేవికి పూజ చేసే సీన్ ని రీక్రియేట్ చేశాడు. సబ్బుకు లక్ష్మీ పూజ చేస్తూ కనిపించాడు. సబ్బుకు లక్ష్మీ పూజ చేస్తున్నా ఏంటి అనుకుంటున్నారా.. ? అంటూ చెప్పుకొచ్చాడు. ఇదే పెద్ద వివాదానికి దారితీసింది. సబ్బుకు లక్ష్మీ పూజ చేయడమేంటి అంటూ హిందూ సంఘాలు మండిపడ్డాయి. వెంటనే ఆ యాడ్ ని డిలీట్ చేయాలని డిమాండ్ చేశాయి. అంతేకాకుండా ఆలీని ఇండస్ట్రీ నుంచి బ్యాన్ చేయాలనీ ఫైర్ అయ్యాయి. దీంతో తప్పు తెలుసుకున్న ఆలీ.. హిందూ సంఘాలకు క్షమాపణ చెప్పాడు. ‘ ఘర్ సోప్ యాడ్.. దేవుడు చేసిన మనుషులు సినిమాలో నేనే చేశాను. బొంబాయి కంపెనీ వాళ్ళు చేయమన్నారు. అందుకే చేశాను. కానీ, చాలామంది బాలేదు సార్ .. ఇబ్బందిగా ఉంది. త్వరగా డిలీట్ చేయండి అని చెప్పారు. నేను డిలీట్ చేసేశాను. ఎవరికైనా బాధ కలిగిఉంటే మనస్ఫూర్తిగా క్షమిస్తారని కోరుకుంటున్నాను’ అంటూ తెలిపాడు. మరి ఈ క్షమాపణపై హిందూ సంఘాలు ఏమంటాయో చూడాలి..



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం జిల్లా ప్రజలకు సూర్యాపేట పోలీస్ ముఖ్య సూచన..

**- ఇంట్లో పని మనుషులని పెట్టుకుంటున్నారా పూర్వాపరాలు పరిశీలించండి.**

**- నేపాల్ వారిని, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వారిని పనిలో పెట్టుకునే ముందు వారి గత చరిత్ర తెలుసుకోవడం మంచిది.**

**.. సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్.**

నేపాల్ నుండి కానీ ఇతర రాష్ట్రాల నుండి కానీ మన జిల్లాకు పని నిమిత్తం వస్తూ ఉంటారు, ఇలాంటి వారిని పనిలో పట్టుకోవడానికి ముందు, ఇండ్లు అద్దెకు ఇచ్చే ముందు వారి గత వివరాలు, నేర చరిత్ర తెలుసుకోవాలి, ఇలాంటి వారి వివరాలు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి, వారి వివరాలు పోలీసు స్టేషన్ నందు నమోదు చేయాలి జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు సూచించారు. పని పెట్టుకునే వారి సమాచారం, కొత్తవ్యక్తులకు ఇండ్లు అద్దెకు ఇచ్చేటప్పుడు వారి వివరాలు పోలీసులకు తెలిపి గత చరిత్ర తెలుసుకోవాలి, నేర చరిత్ర కలిగిన వ్యక్తులను పని లో పెట్టికోవద్దు అని కోరారు. నేరాల నిర్మూలన, దొంగతనాల నిర్మూలనలో పోలీసు వారికి సహకరించాలి అని కోరారు. ఇంట్లో పని మనుషులుగా చేరిన పనివారు దోపిడీలకు, దొంగతనాలకు, దాడులకు, అగాయత్యాలకు పాల్పడుతున్న సంఘటనలు, కేసులు నమోదు అవుతున్నాయి, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు జిల్లా ప్రజలకు ముఖ్య సూచనలు చేశారు. ఇంట్లో పని మనుషలని పెట్టుకునే ముందు వారి పూర్వాపరాలు పరిశీలించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలు ముందస్తుగా అప్రమత్తంగా ఉండాలని కోరారు. కొత్తవ్యక్తులను, గుర్తింపు లేని వారిని చేరదీస్తే వారి నుండి అపాయం సంభవించే అవకాశం ఉందని గుర్తు చేశారు. పథకం ప్రకారం పనిలో చేరి నేరాలకు పాల్పడతారని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రజల రక్షణలో జిల్లా పోలీస్ శాఖ అనుక్షణం పనిచేస్తుందని తెలిపారు. అనుమానిత వ్యక్తుల సమాచారం ఉంటే స్థానిక పోలీసులకు డయల్ 100 కు, జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712686026, 8712686057 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## భీంపల్లి లో వందల సంఖ్యలో కోళ్లు మృతి.. రైతు బిక్షపతి ఆవేదన

**మన దునియా ప్రతినిధి కమలాపూర్**





హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రం,భీంపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గత సంవత్సరం నుంచి నాటు కోళ్ల పెంపకాన్ని జీవనాధారంగా చేసుకుని సాగిస్తున్న రైతు బిక్షపతికి భారీ నష్టం వాటిల్లింది. సుమారు రూ.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన నాటు కోళ్ల ఫామ్‌లో ఒక్కసారిగా 200కు పైగా కోళ్లు మృతి చెందడంతో రైతు కుటుంబం తీవ్ర ఆవేదనలో మునిగిపోయింది.కోళ్లు ఏ కారణంతో మృతి చెందాయో అర్థంకాని పరిస్థితి నెలకొనగా, దాదాపు రూ.3 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు రైతు తెలిపాడు. ప్రతిరోజూ కోళ్ల పెంపకం వాటి ఆదాయం పైనే తన కుటుంబ జీవనం ఆధారపడి ఉందని, చేతికొచ్చిన కోళ్లు ఇలా మృతి చెందడం తట్టుకోలేకపోతున్నారు,రైతు.అకినపల్లి,బిక్షపతి ప్రస్తుతం కమలాపూర్ వ్యవసాయ, మార్కెట్ డైరెక్టర్ గా కొనసాగుతున్నాడు,ఒక్కసారిగా వందల సంఖ్యలో కోళ్లు చనిపోవడంతో కన్నీరుమున్నీరయ్యాడు ఇలా చనిపోయిన కోళ్ల విషయం పైన గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ఘటన స్థలాన్ని చూసిన గ్రామ ప్రజలు చలించిపోయారు. కోళ్ల మృతికి గల అసలు కారణాలు ఏమిటన్న దానిపై అర్థం కానీ పరిస్థితి నెలకొంది తనకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం గుర్తించి ఆర్థిక సహాయం అందించాలని రైతు బిక్షపతి విజ్ఞప్తి చేశాడు.

## RWS పంచాయితీ రాజ్ శ్ర శాకా పథకంలో నల్లాల పైపు లైన్లు ప్రారంభ

**ప్రారంభబించిన గ్రామ సర్పంచ్ బాషిపాక సదయ్య గారు**

**మన దునియా,సంగెం.మే12**

ఈ రోజు గవిచర్ల గ్రామంలో గుండ బ్రహ్మయ్య దేవస్థానం దగ్గర లో సర్పంచ్ మాట్లాడుతు. గ్రామ ప్రజలు కు నీటి సమస్య రాకుండా చేయడం మా బాధ్యత ఈ పైప్ లైన్ సుమారు1500 మీటర్లుఅంచనా పని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి సంపత్ మాజీ సర్పంచ్ పత్తిపాక రమేష్ మీడియా ప్రతినిధి మహబూబ్ పాషా షా పంచాయతీ కార్యదర్శి సునీత గారుమరియు వార్డు సభ్యులు భాషిపాక అశోక్ అచ్చ వర్ష గూడ రమ ముప్పు రాధిక రమేష్ ఏల్గొండరాధిక భాస్కర్ యారా పూజా రఘు కద్దూరి కరుణాకర్ వేల్పుల అనిల్ కర్దూరి కలింగర్ ముస్కు రవి కర్దూరి చిన్న రాజు వేలూరు వేణు మరియు ముప్పు శీను బుట్టి రాజు ఎండి పాషా గ్రామపంచాయతీ సిబ్బంది దోనికల వెంకటేశ్వర్లు బండ్లోజు రాంబ్రహ్మం బాషి పాక ఉప్పలయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర అత్యంత కీలకం: ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి





**మాదకద్రవ్యాల నియంత్రణలో పోలీసుల పనితీరు అభినందనీయం**

**మోపాల్ పోలీస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన**

**తనవంతుగా రూ.10 లక్షల సహకారం**

**ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా,:**

సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసుల పాత్ర అత్యంతం కీలకమని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే . భూపతి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మోపాల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న పోలీస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏసీపీ బి.ప్రకాష్, సీఐ సురేష్, స్థానిక ఎస్ఐ సుస్మిత కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ నిర్మాణంలో మండలంలోని అన్ని గ్రామాల నాయకులు తమవంతుగా సహకారం అందించడం అభినందనీయమని తెలిపారు. కాగా పోలీస్ స్టేషన్ నిర్మాణానికి తనవంతుగా రూ.10 లక్షలు కేటాయించారు. పోలీస్ స్టేషన్ అంటే కేవలం పోలీసులది మాత్రమే అన్న అపోహను ప్రజలు వీడాలని, అది ప్రజల భద్రత కోసం ఏర్పాటు చేయబడిందని చెప్పారు. అందరి సహకారంతో పోలీస్ స్టేషన్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకొని త్వరలోనే ప్రారంభించుకోవాలని ఆకాంక్షించారు.స్థానిక పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కృషి చేస్తాని స్థానిక ఎస్ ఐ తో పాటు సిబ్బందిని ఎమ్మెల్యే ప్రత్యకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, రాష్ట్ర కల్లుగీత కార్మిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోపాల్ సాయి రెడ్డి, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు జలందర్ , స్థానిక మోపాల్, సర్పంచ్ రవి, ఉప సర్పంచ్ , రామ గౌడ్, కులాస్పూర్ సర్పంచుల ఫోరం. ఉప,అధ్యక్షుడు సర్పంచ్, జలంధర్ రెడ్డి, మాజీ , రెవెన్యూ అధికారి, రాజేశ్వర్, ప్రతాప్ సింగ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పొలసాని శ్రీనివాస్, రాంచందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల సర్పంచులు. తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ రేఖ ,ఆకస్మిక తనిఖీ,









**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

మోపాల్:

నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం ముదక్ పల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సొసైటీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించారు. తాసిల్దార్ రేఖ మాట్లాడుతూ వడ్లు కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు కనీస వసతులు లారీ లు టెంట్ వాటర్, ఆమె పరిశీలించారు. రైతులతో లారీల ఇబ్బందులు ఏవైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తురతురగా వడ్లను కొనుగోలు చేయాల్సిందిగా సొసైటీ సెక్రటరీ ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే తాసిల్దార్ కి ఫిర్యాదు చేయాల్సిందిగా ఆమె రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. గ్రామ సర్పంచ్ నరేష్ మెదక్ పల్లి జిపిఓ గున్నం సంతోష్ గ్రామపంచాయతీ సెక్రటరీ సురేష్, సొసైటీ సెక్రటరీ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారంపై కేంద్రం సంచలన నిర్ణయం..

**త్వరలో కొత్త 'గోల్డ్ మానిటైజేషన్' పాలసీ!**

**మన దునియా,న్యూఢిల్లీ:మే13**

దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయానికి సిద్ధమవుతోంది. త్వరలో కొత్త 'గోల్డ్ మానిటైజేషన్ పాలసీ' తీసుకురానున్నట్లు సమాచారం. ఈ పథకం ద్వారా ప్రజల ఇళ్లలో నిల్వగా ఉన్న బంగారాన్ని బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురావడమే లక్ష్యంగా కేంద్రం ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 10 గ్రాముల బంగారం ఉన్నా బ్యాంకులో డిపాజిట్ చేసే అవకాశం కల్పించాలనే ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి.

**కొత్త గోల్డ్ మానిటైజేషన్ పాలసీ..**

భారతీయుల వద్ద సుమారు 30,000 టన్నుల బంగారం నిల్వగా ఉందని అంచనా. అయితే ఈ బంగారం ఎక్కువగా ఇళ్లలోనే ఉండిపోవడంతో దేశానికి పెద్దగా ఉపయోగం లేదు. దీంతో ఏటా భారీ స్థాయిలో బంగారం దిగుమతులు చేసుకోవాల్సి వస్తోంది. ఈ దిగుమతుల వల్ల విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి పెరుగుతోంది. రూపాయి విలువ కూడా ప్రభావితమవుతోంది. కొత్త గోల్డ్ మానిటైజేషన్ పాలసీ ద్వారా ప్రజలు తమ బంగారాన్ని బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తే దానిపై వడ్డీ పొందే అవకాశం ఉంటుంది. అదనంగా పన్ను మినహాయింపులు కూడా ఇవ్వాలని కేంద్రప్రభుత్వం పరిశీలిస్తోంది. దీనివల్ల సామాన్యులు ఇంట్లో ఖాళీగా ఉన్న బంగారంతో ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.

**రూపాయి విలువ బలోపేతం..**

ఇక డిపాజిట్ చేసిన బంగారాన్ని జ్యువెలర్లకు అందించే విధానం కూడా ఉండొచ్చని సమాచారం. దీంతో దేశీయ ఆభరణాల తయారీ రంగానికి ప్రయోజనకరమవుతుంది. ఆర్థిక నిపుణుల ప్రకారం కనీసం 2,000 టన్నుల బంగారం బ్యాంకింగ్ వ్యవస్థలోకి వస్తే మూడేళ్ల వరకు బంగారం దిగుమతుల అవసరం గణనీయంగా తగ్గవచ్చు. బంగారం దిగుమతులు తగ్గితే రూపాయి విలువ బలోపేతం కావడంతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు జరుగుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. దీంతో కేంద్రం తీసుకురానున్న కొత్త గోల్డ్ మానిటైజేషన్ పాలసీపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది..



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
మే । గురువారం । 14 । 2026



# విద్య పై పెట్టేది ఖర్చు కాదు.. భవిష్యత్తు తరాలకు పెట్టుబడి: ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి





**గ్రామస్థాయిలో విద్యను బలోపేతం చేయాలి**
**ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో సర్పంచులు భాగస్వాములు కావాలి**
**విద్యా,వైద్యం,వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట**
**విద్య ద్వారా సమాజం మార్పు**
**రైజింగ్ తెలంగాణ 2047 దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు**
**తల్లితండ్రులకు పిల్లల చదువు భారం కాకుండా ప్రభుత్వం కృషి**
**ఎస్ఎస్సి ఫలితాల్లో నిజామాబాద్ విద్యార్థుల ప్రతిభ అభినందనీయం**
**విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి**
**మల్కాపూర్ లో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్,ధర్పల్లిలో ప్లూూ స్కూల్**

**ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

తల్లితండ్రులకు పిల్లల చదువు భారం కాకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభత్వ విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకొస్తుందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే .భూపతి రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం డిచ్ పల్లి మండలంలోని స్థానిక జి కన్వెన్షన్ హాల్లో విద్యా వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి సర్పంచులకు ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. కార్యక్రమ ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన, తెలంగాణ రాష్ట్ర గీతాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే .భూపతి రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా,వైద్యం, వ్యవసాయానికి పెద్దపీట వేస్తుందన్నారు. అందులో భాగంగానే నిజామాబాద్ జిల్లాకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు, తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల, వ్యవసాయ కళాశాలతో పాటు రూ. 200 కోట్లతో మల్కాపూర్ లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. త్వరలోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లో కల్పిస్తున్న సౌకర్యాలను తదితర అంశాల ను పై ఎమ్మెల్యే ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.విద్య ద్వారా సమాజంలో మార్పు సాధ్యపడుతుందని చెప్పారు. అన్ని దానాల్లో కన్నా విద్యా దానం చాలా గొప్పదని పునరుద్ఘాటించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని రైజింగ్ తెలంగాణ 2047 దిశగా ముందుకు సాగుతోందని అందులో ప్రతి ఒక్కరికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, రాష్ట్ర కల్లుగీత కార్మిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, జెడ్పీ సీఈ ఓ సాయగౌడ్, జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ కుమార్,డిఎల్పీఓ శ్రీనివాస్, ఎంఈఓ లు నరేష్,సాయిలు,గాయత్రి,రమేష్, శ్రీనివాస్,రాములు,సెవ్లా నాయక్,సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు మునిపల్లి చిన్న సాయిరెడ్డి, సర్పంచ్ ఫోరం రూరల్ నియోజకవర్గ అధ్యక్షుడు గొట్టిపాటి వాసు, ఆయా మండలాల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్,మోహన్, జలందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోపాల్ సాయి రెడ్డి, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు జలందర్ ,డీసీసీ ప్రధాన కార్యదర్శి పోలసాని శ్రీనివాస్, రాంచందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# మంగపేట మండలంలో అనాధ యువతి పెళ్లికి ఆర్ధిక సాయం చేసిన టిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగ జ్యోతి





**మన దునియా, వాజేడు ,మే 13**

మంగపేట మండలం పొదుమూరు గ్రామానికి చెందిన ముస్తఫ్ మరియు హసీనా అను తల్లిదండ్రులను కోల్పోయి ఎన్నో కష్టాల మధ్య వివాహం చేసుకుంటున్నా నస్రిన్ పేదింటి ఆడబిడ్డకు ఆర్థిక సాయం చేసిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేసింది వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మానవత్వాన్ని సాటిన మీ సేవా భావం మీ సహాయం మా కుటుంబానికి ఎంతో ధైర్యం ఆనందాన్ని ఇచ్చింది ఇలాంటి మంచి మనసుతో మరెందరికొ ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నాను మీ స్ఫూర్తి కి హృదయపూర్వక అభినందనలు ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్ జిల్లా నాయకులు జగదీష్ మైనార్టీ సీనియర్ నాయకులు ఆయుబ్ ఖట్టో మంగపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు నూనె లింగయ్య నరసింహ సాగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ యాదవ్ మాజీ మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ చల్ల గురు గుల తిరుపతి మాజీ మహిళా అధ్యక్షురాలు కాటూరి సుగుణ మాజీ మైనార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు అఫ్జల్ పార్టీ నాయకులు పంజాలసత్యం రామన్న రాంబాబు యూత్ నాయకులు గుండారాపు రమేష్ పిల్లల మర్రి వేణు గౌని రమేష్ సుంకోజ్ ప్రశాంత్ కమలాపురం మాజీ గ్రామ సోషల్ మీడియా ఇన్ చార్జ్ బీస సాంబయ్య మంగపేట మండల మాజీ సోషల్ మీడియా ఇన్ చార్జి గుడివాడ శ్రీహరి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఫిర్యాదు..?

**మండల భూపాల్‌పై కేసు నమోదు చేసిన మట్టేవాడ పోలీసులు**

**మనదునియా,వరంగల్:మే 13**

వరంగల్ ఉమ్మడి జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ రామల సునీత ఫిర్యాదుతో మట్వాడ పోలీసులు మండల భూపాల్‌పై కేసు నమోదు చేశారు. విధి నిర్వహణకు ఆటంకం కలిగించడం, అసత్య ప్రచారాలు చేయడం, సోషల్ మీడియా వేదికల ద్వారా వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు.2013 నుంచి దేవాదాయ శాఖలో సేవలు అందిస్తున్న సునీత ప్రస్తుతం శ్రీ భద్రకాళి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.గత రెండేళ్లుగా కార్యాలయ పత్రాల నకళ్లు సేకరించి ఆలయ సిబ్బంది, అర్చకులను బెదిరిస్తూ డబ్బుల కోసం వేధింపులకు పాల్పడుతున్నారని ఆమె పిర్యాదులో పేర్కొన్నారు.అలాగే ఏప్రిల్ 29న వరంగల్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి, అనంతరం ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి సోషల్ మీడియా వేదికలలో భూ ఆక్రమణలు, అవినీతి, అధికార దుర్వినియోగం వంటి ఆరోపణలు చేస్తూ తనపై అసత్య ప్రచారాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.భూపాల్ అనుమతి లేకుండా తన కార్యాలయంలోకి ప్రవేశించి మహిళా సిబ్బందితో అమర్యాదగా ప్రవర్తించడమే కాకుండా, తనను హిందూ వ్యతిరేకిగా ముద్ర వేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఫిర్యాదుతో పాటు సమర్పించిన డిజిటల్ ఆధారాలను పరిశీలించిన మట్వాడ పోలీసులు భారతీయ న్యాయ సంహిత (దీచీూ)లోని సెక్షన్లు 329(4), 351(2), 308(3), 221 మరియు 356(2) కింద క్రైమ్ నంబర్ 126/2026గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు విచారణను ఎస్ఐ బి. శ్రీనివాస్‌కు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు..

## పేకాటరాయుడ్లు అరెస్ట్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం, కమ్మర్పల్లి మండలం .అమీర్ నగర్ గ్రామ శివారులో పక్కా సమాచారం అందుకున్న పోలీసులు పేకాట ఆడుతున్న స్థావరంపై కమ్మర్‌పల్లి పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. కమ్మర్‌పల్లి ఎస్సై . అనిల్ రెడ్డి మరియు వారి సిబ్బంది కలిసి నిర్వహించిన ఈ తనిఖీల్లో, పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుల వద్ద నుండి రూ. 23,110 నగదు మరియు 6 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై అనిల్ తెలిపారు.

## పిల్లలకు జీవన నైపుణ్యాలను నేర్పించండి.



ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాల పరిజ్ఞానంతో మాత్రమే ముందుకు సాగలేరు.జీవితంలో విజయవంతం కావాలంటే జీవన నైపుణ్యాలు ఎంతో కీలకమైనవి. ప్రతి పిల్లవాడిలో అపారమైన ప్రతిభ దాగి ఉంటుంది. సరైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం, జీవన నైపుణ్యాలు అందిస్తే వారు గొప్ప వ్యక్తులుగా ఎదుగుతారు. విద్య అనేది జీవితాన్ని మార్చే శక్తి" విద్య అనేది కేవలం మార్కులు సాధించడానికి మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసం, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు మరియు మానవీయ విలువలను పెంపొందించేందుకు దోహద పడాలి.నేటి పిల్లలు సాంకేతిక పరిజ్ఞానంలో ముందంజలో ఉన్నప్పటికీ, భావోద్వేగ నియంత్రణ, సమస్య పరిష్కార నైపుణ్యాలు, సంభాషణా నైపుణ్యాలు, సమయపాలన, సహనం, క్రమశిక్షణ వంటి అంశాల్లో మరింత శిక్షణ అవసరం. చిన్నప్పటి నుంచే పిల్లలకు జీవన నైపుణ్యాలను నేర్పించడం ద్వారా వారు భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే బాధ్యత గల పౌరులుగా ఎదుగుతారు.పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కలిసి పనిచేయాలి . పిల్లలపై అనవసర ఒత్తిడి తీసుకురాకుండా, వారి ఆసక్తులు, ప్రతిభలను గుర్తించి ప్రోత్సహించాలి. విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు నైతిక విలువలు, సేవాభావం, దేశభక్తి, పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడం అత్యంత అవసరం.సోషల్ మీడియా మరియు మొబైల్ ఫోన్ల అధిక వినియోగం వల్ల పిల్లలు మానవ సంబంధాలకు దూరమవుతున్నారు. వేసవి కాలంలో పిల్లలను క్రీడలు, పుస్తక పఠనం, సృజనాత్మక కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాల వైపు మళ్లిస్తే పిల్లలలో వ్యక్తిత్వ వికాసం సాధ్యపడుతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, కౌన్సెలింగ్ అందించడం ద్వారా వారి భవిష్యత్తును తీర్చిదిద్దవచ్చు.తల్లిదండ్రులు పిల్లల్ని గమనిస్తూ, వారు విద్యాపరంగా సామాజికపరంగా జీవితంలో ఎదురయ్యే ఒత్తిడులు, వైఫల్యాలను ధైర్యంగా ఎదుర్కొనేలా మానసిక దృఢత్వాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉంది. కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్ వర్క్, నాయకత్వ లక్షణాలు, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం వంటి జీవన నైపుణ్యాలు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు పొందడంలో కూడా ఎంతో దోహద పడతాయి.

By
డాక్టర్ మొహమ్మద్ ఆజమ్ అలీ
అసిస్టెంట్ ప్రొఫెసర్, రాష్ట్రపతి సేవా పురస్కార గ్రహీత

## ప్రేమ పేరుతో మోసం.. యువతిపై లైంగిక దాడి కేసులో యువకుడు అరెస్టు

**మన దునియా,గీసుగొండ,మే13**




ప్రేమిస్తున్నానని నమ్మించి యువతిపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడిని గీసుగొండ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ విశ్వేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం మనుగొండ గ్రామానికి చెందిన తుప్పరి ఉదయ్ శంకర్(29) బాధిత యువతితో పదో తరగతి నుంచి పరిచయం పెంచుకుని ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. అనంతరం బెదిరింపులకు గురిచేస్తూ బలవంతంగా శారీరకంగా కలిశాడు. వివాహం గురించి అడగ్గా ఫొటోలు సోషల్ మీడియాలో పెడతానని, కుటుంబ సభ్యులను చంపుతానని బెదిరించాడు.ఏప్రిల్ 24న రాత్రి నిందితుడు బాధితురాలి ఇంట్లో అక్రమంగా ప్రవేశించగా స్థానికులు పట్టుకుని ప్రశ్నించారు. ఆమెను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నిందితుడు చెప్పాడు. మరుసటి రోజు బాధితురాలి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు నిందితుడి ఇంటికి వెళ్లి మాట్లాడగా నిందితుడు, అతడి తండ్రి సమ్మయ్య, అక్క అన్నపూర్ణ కలిసి దూషించి బెదిరించారు. బాధితురాలి ఫిర్యాదుతో గీసుగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న నిందితుడు ఉదయ్ శంకర్‌ను మంగళవారం సాయంత్రం ఊకల్లు క్రాస్ వద్ద అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ విశ్వేశ్వర్ తెలిపారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మెన్ ను వెంటనే ఏర్పాటు చేయాలి



**మన దునియా. హనుమకొండ:**

రాష్ట్రంలో ప్రభుత్వ మార్పును కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు కష్టపడి పని చేశాం రాజకీయ మార్పు మా ఓటుబ్యాంకు తోనే జరిగింది నమ్మి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటువేసి గెలిపించిన మా సంఘానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయకుండా ఈ ప్రభుత్వం మా అభివృద్ధి ని అడ్డుకోవడం మంచిది కాదు అని విశ్వ బ్రాహ్మణ న్యాయవేదిక రాష్ట్ర కార్యదర్శి కలకోటి శ్రీధరాచార్యులు ప్రభుత్వాన్ని కోరారు రాష్ట్రం లో 10 %జనాభా కలిగి ఉన్నాం మా ఓట్లతో గెలిచి మా కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయక పోవడం బాధాకరం అని శ్రీధరాచర్యులు ఆవేదన వ్యక్తం చేశారు విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి మాకు సరియైన గౌరవం ఇవ్వకుంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేపట్టి నిరసన వ్యక్తం చేస్తానని విశ్వ బ్రాహ్మణ న్యాయవేదిక డిమాండ్ చేశారు

## చీజ్ ఆరోగ్యానికి ఎంత మంచిదంటే..?



చీజ్ తో తయారు చేసే ఆహార పదార్థాలు ఎంతో రుచిగా ఉంటాయి. ఇంకా అలాగే చీజ్ కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. చీజ్ ను తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ చీజ్ ను మితంగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. చీజ్ లో క్యాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలను ధృడంగా ఇంకా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చీజ్ ను తీసుకోవడం వల్ల ఎముకలు గుల్లబారడం ఇంకా ఎముకల పగుళ్లు వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.చీజ్ లో ప్రోటీన్ అనేది ఎక్కువగా ఉంటుంది. కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో, దేహ పుష్టికి ప్రోటీన్ అనేది ఎంతో సహాయపడుతుంది. అంతేకాకుండా చీజ్ లో విటమిన్ బి12, విటమిన్ ఎ, ఫాస్పరస్ ఇంకా జింక్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఇలా చాలా రకాలుగా సహాయపడతాయి. అలాగే బరువు తగ్గడంలో కూడా చీజ్ మనకు సహాయపడుతుంది. ఈ చీజ్ లో క్యాలరీలు, ప్రోటీన్, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్నప్పటికి దీనిని కొద్ది మోతాదులో తీసుకోగానే కడుపు నిండిన భావన కలుగుతుంది.ఇంకా చీజ్ ను తీసుకోవడం వల్ల త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల మనం ఇతర ఆహారాలను తక్కువగా తీసుకుంటాము.ఇంకా అలాగే కొన్ని రకాల చీజ్ లు ప్రోబయాటిక్స్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇంకా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడంలో దోహదపడతాయి. ఈ విధంగా చీజ్ మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని దీనిని తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.కాబట్టి ఖచ్చితంగా చీజ్ ని తినండి. అనేక ఆరోగ్య ప్రయోజనాలని పొందండి.

## పిల్లల్లో జింక్ లోపం నష్టాలు...

ప్రతి తల్లిదండ్రులకి వారి పిల్లలే ఒక ప్రపంచంగా భావిస్తూ, వారు పడిన కష్టం వారి పిల్లలు పడకూడదు అంటు,వారికి ఏమి ఇష్టమైతే ఆట వస్తువులు కొనివ్వడం,ఇష్టమైన ఆహారాలను అతిగా ఇవ్వడం, సరైన క్రమశిక్షణలో పెట్టకపోవడం వంటి వాటి వల్ల సమాజా నికి ఎంత హాని కలుగుతుందో అంతే మోతాదులో వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని గ్రహించలేకపోతున్నారు. పిల్లలకు పోషకాహార లోపాలలో తలెత్తడం వాళ్ళ వారి ఆరోగ్యం రోజురోజుకి క్షీణిస్తోందని వైద్య నిపుణులు కూడా హెచ్చరిస్తూ ఉన్నారు.మరి ముఖ్యంగా 10 మందిలో 6 మంది పిల్లలు జింక్ లోపాలతో బాధపడుతున్నారని,దాని వల్ల చాలా అనారోగ్యాలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు కూడా. రోగనిరోధక వ్యవస్థ దెబ్బ తినడం. : పిల్లలు తినే ఆహారాల్లో జింకు లోపం వల్ల,రోగాలకు కారణమైన బ్యాక్టీరియా మరియు ఫంగస్ తో సైనికుడిలా పోరాడే రోగనిరోధక వ్యవస్థ దెబ్బతింటుందని చాలా పరిశోదనాల్లో కూడా తేలింది.కావున ఇమ్యూన్ సిస్టమ్ సరిగా పని చేసేందుకు జింక్ అధికంగా ఉన్న గుమ్మడి కాయ,గుమ్మడి గింజలు,బాదాం,పాలు, అరటిపండు వంటి ఆహారాలను అధికంగా ఇవ్వడం అలవాటు చేయండి. బ్లడ్ క్లాటింగ్ అవకపోవడం..: పిల్లలు తరుచూ దెబ్బలు తగిలించుకుంటూనే ఉంటారు.కొంతమందికి బ్లడ్ కొంతసేపు వచ్చి,గాయం దగ్గర బ్లడ్ క్లాట్ అవుతుంది.కానీ జింక్ లోపం కలవారికి బ్లడ్ గడ్డ కట్టకుండా,దారాలంగా రక్తం వస్తూనే ఉంటుంది. రక్తహీనత ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.కావున పిల్లలకు బ్లడ్ క్లాటింగ్ సక్రమంగా జరగాలంటే జింకు ఉన్న ఆహారాలు ఎక్కువగా ఇవ్వడం చాలా అవసరం.

# కొలెస్ట్రాల్ ఉన్న వారు నెయ్యి తినవచ్చా..?

నెయ్యి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. నెయ్యిలో పోషకాలతో పాటు ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.. నెయ్యి తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో అనేక విటమిన్లు, కాల్షియం, పొటాషియం ఉన్నాయి. ఇది కాకుండా, నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఉన్నాయి. నెయ్యి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. నెయ్యిలో పోషకాలతో పాటు ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.. నెయ్యి తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో అనేక విటమిన్లు, కాల్షియం, పొటాషియం ఉన్నాయి. ఇది కాకుండా, నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఉన్నాయి. శరీరానికి శక్తి రావాలంటే నెయ్యి తినాలని నిపుణులు చెబుతున్నారు. నెయ్యి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. చర్మం, జుట్టు సమస్యలను కూడా నయం చేస్తుంది. నెయ్యి పోషకాలకు పవర్ హౌస్‌గా పేర్కొంటారు. శరీరానికి ఎంతో అవసరమైన విటమిన్-ఎ, విటమిన్-ఇ, విటమిన్-బి విటమిన్ కే తోపాటు విటమిన్ డి పుష్కలంగా ఉంటాయి.. అంతేకాకుండా.. ఒమేగా -3, ఒమేగా-6 వంటి ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు, లినోలిక్, బ్యుటిరిక్ యాసిడ్స్ వంటి పోషకాలు ఉన్నాయి. నెయ్యిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, ప్రస్తుత కాలంలో కొలెస్ట్రాల్‌తోపాటు ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు నెయ్యిని తినవచ్చా.. లేదా..? తింటే ఏమవుతుంది..? ఒకవేళ తింటే ఎంత తినాలి.. అనే ప్రశ్నలు సాధారణంగా ప్రతి ఒక్కరినీ వెంటాడుతున్నాయి. ఆయుర్వేదంలో ఔషధ వినియోగం: నెయ్యిలోని పోషకాలు, విశిష్ట లక్షణాల కారణంగా ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగిస్తారు. నెయ్యి శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతూ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుందని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు..కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు కూడా నెయ్యి తినవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.. అయితే.. రోజుకు కేవలం 2 నుంచి 3 స్పూన్లు నెయ్యి మాత్రమే తీసుకోవడం మంచిది.. అంతకు మించి నెయ్యి తీసుకోకూడదని పేర్కొంటున్నారు.కాబట్టి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగకుండా జాగ్రత్తపడాలి. చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని పేర్కొంటున్నారు.. కొలెస్ట్రాల్ ఉన్నవారు ముందుగా వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకుని.. వారి సూచనల ప్రకారం.. నెయ్యిని తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.



## వెల్లుల్లి పరిమితి దాటి తింటే అనారోగ్య సమస్యలు తప్పవు

వెల్లుల్లిని ఆయుర్వేదం ప్రకారం సర్వ రోగ నివారిణిగా పిలుస్తారు. ముఖ్యంగా వెల్లుల్లి లేకుండా ఏ భారతీయ వంటకం ఉండదంటే అతిశయోక్తి కానేకాదు. వెల్లుల్లి కేవలం రుచి కోసమే కాకుండా..ఆరోగ్యపరంగా కూడా చాలా లాభదాయకం. ప్రతి భారతీయుని కిచెన్‌లో తప్పకుండా లభించే పదార్థం వెల్లుల్లి, సాధారణంగా వెల్లుల్లిని తాలింపు కోసం లేదా వంటల రుచి కోసం ఉపయోగిస్తుంటారు. అయితే అంతకుమించిన ఆరోగ్య ప్రయోజనాలు వెల్లుల్లిలో దాగున్నాయి. అందుకే తల్లి చేసే మేలు వెల్లుల్లి కూడా చేయదంటారు. కానీ వెల్లుల్లిని మోతాదుకు మించి తినకూడదంటారు. పరిమితి దాటితే వెల్లుల్లితో అనర్థాలే ఎక్కువ. ఆ వివరాలు మీ కోసం..వెల్లుల్లిని ఆయుర్వేద శాస్త్రంలో ఆరోగ్య ఖజానాగా పిలుస్తారు. ఎందుకంటే వెల్లుల్లిలోని పోషక పదార్థాలు చాలా ఎక్కువ. ఇందులో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, పొటాషియం, ఫాస్పరస్, ఐరన్ వంటి న్యూట్రియంట్లు ఉన్నాయి. అయితే మోతాదు దాటకూడదు. వెల్లుల్లి మోతాదు దాటి తినడం వల్ల ఛాతీలో మంట సమస్య ఏర్పడుతుంది. దీనికి కారణం వెల్లుల్లిలో ఎసిడిక్ కాంపౌండ్ ఎక్కువగా ఉండటం. ఈ మంట చాలా సందర్భాల్లో భరించలేకుండా ఉంటుంది.వెల్లుల్లితో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అందుకే లో బీపీ రోగులు వెల్లుల్లి తీసుకోకూడదు. వెల్లుల్లి అతిగా తీసుకుంటే హైపర్ టెన్షన్ సమస్య ఏర్పడవచ్చు. శరీరంలో విపరీతమైన అలసట ఉంటుంది. వెల్లుల్లి స్వభావం వేడి చేసేది కావడంతో వేసవిలో వెల్లుల్లికి దూరంగా ఉండాలి. చలి సంబంధిత సమస్యలున్నప్పుడు వెల్లుల్లి తినడం చాలామందికి అలవాటు. ఆరోగ్యానికి ఎంతమంచిదైనా సరే రోజుకు 1-2 రెమ్మలకు మించి తినకూడదు. అదే పనిగా వెల్లుల్లి తింటే నోటి దుర్వాసన కూడా వస్తుంది.



## ఒత్తిడిని తగ్గించుకోవాలంటే ఏం చేయాలో తెలుసా?

ఈ రోజుల్లో ఉద్యోగ రీత్యా లేదా ప్రేమ, డబ్బు లేదా ఫ్యామిలీ పరంగా ఏదయినా కారణం చేత చాలామంది టెన్షన్ లేదా ఒత్తిడికి గురవుతారు. దీని వలన మన మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. ప్రతి చిన్న దానికి ఎక్కువగా ఆలోచించడం వలన కూడా టెన్షన్, ఒత్తిడి వంటివి పెరుగుతాయి. మనం ఇతరులతో ఎలా మాట్లాడాలి వారు మనకు ఎలా స్పందిస్తారో ముందుగా ఊహించుకొని మనం అనుకున్న అంచానాలు రీచ్ అవ్వకపోయినా ఒత్తిడికి గురవుతారు. కాబట్టి మనం ప్రతి విషయంలో ఎలా జరిగిన దానిని స్వీకరించగలగాలి అంతేగాని దాని గురించి ఆలోచిస్తూ ఉండకూడదు. మన మూడ్ సరిగ్గా లేకపోయిన ఆ సమయంలో మనం తీసుకునే నిర్ణయాలు చెడుగా ఉంటాయి. దీని వలన మనం అవతలివారిలో నెగిటివిటీ ని పెంచిన వారమవుతాము. తరువాత మనం వారు మన గురించి ఏమి ఆలోచిస్తున్నారో అని అనుకుంటూ ఉంటాము ఇలా ఆలోచనలతో ఒత్తిడికి గురవుతాము. కాబట్టి మన మూడ్ బాగోలేనప్పుడు ఎటువంటి నిర్ణయాలు తీసుకోకపోవడమే మంచిది. లావుగా ఉన్నామని లేదా సన్నగా ఉన్నామని లేదా ఏదయినా మానసిక, శారీరక సమస్య వచ్చినా కొందరు చాలా బాధపడుతుంటారు. అంతే కానీ సమస్యకు పరిష్కారం వెతకరు. కాబట్టి మనం ఏదయినా సమస్య వచ్చినప్పుడు బాధపడకుండా దానికి పరిష్కారం వెతకాలి. ఈ మధ్య చాలామంది దానిలోనే సినిమాలు, సీరియళ్లు, షోస్ చూస్తున్నారు కాబట్టి దీని వలన మనం ఎక్కువ సమయం స్క్రీన్ మీద గడుపుతున్నారు. దీని వలన మెంటల్ హెల్త్ ఇష్యూస్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి మనం లో సినిమాలు, సిరీస్ లు చూసేటప్పుడు మధ్యమధ్యలో బ్రేక్ ఇస్తూ ఉండాలి దాని వలన మన ఆరోగ్యానికి మంచిది. ఒత్తిడి వలన మనకు గుండె సమస్యలు, ఆస్తమా, హైపర్ టెన్షన్, జుట్టు రాలడం వంటి సమస్యలు వస్తాయి. ఒత్తిడిని, టెన్షన్ ను తగ్గించుకోవడానికి మనం మొదట ఎక్కువగా ఆలోచించడం తగ్గించు కోవాలి. ఇంకా యోగా, ధ్యానం వంటివి చేస్తూ ఉండాలి. వీటి వలన రిలీఫ్ గా ఉంటుంది.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# చెలరేగిన రఘువంశీ, రింకూ సింగ్... కేకేఆర్ భారీ స్కోరు

**ఆర్సీబీ ముందు 193 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచిన కోల్‌కతా**

**అద్భుత హాఫ్ సెంచరీతో రాణించిన అంగ్‌క్రిష్ రఘువంశీ**

**చివర్లో మెరుపు ఇన్నింగ్స్ ఆడిన రింకూ సింగ్**

**మరోసారి కీలక భాగస్వామ్యాలు నమోదు చేసిన కేకేఆర్ బ్యాటర్లు**

**టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న బెంగళూరు**

ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ భారీ స్కోరు సాధించింది. యువ బ్యాటర్ అంగ్‌క్రిష్ రఘువంశీ (71) అద్భుత హాఫ్ సెంచరీకి, విధ్వంసక బ్యాటర్ రింకూ సింగ్ (49లి) మెరుపు ఇన్నింగ్స్ తోడవడంతో నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. ఆర్సీబీకి 193 పరుగుల కఠిన లక్ష్యాన్ని నిర్దేశించింది.రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆర్సీబీ కెప్టెన్ బౌలింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్ ప్రారంభించిన కోల్‌కతాకు మంచి ఆరంభమే లభించినా, ఓపెనర్లు ఫిన్ అలెన్ (18), కెప్టెన్ అజింక్య రహానే (19) త్వరగా పెవిలియన్ చేరారు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన రఘువంశీ, కామెరూన్ గ్రీన్ (32)తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 68 పరుగులు జోడించారు.గ్రీన్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన రింకూ సింగ్‌తో కలిసి రఘువంశీ అసలు సిసలైన విధ్వంసం సృష్టించాడు. వీరిద్దరూ ఆఖరి ఓవర్లలో ఆర్సీబీ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. ముఖ్యంగా 46 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 71 పరుగులు చేసిన రఘువంశీ, ఆఖరి బంతికి రనౌట్ అయ్యాడు. మరోవైపు రింకూ సింగ్ కేవలం 29 బంతుల్లోనే 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 49 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. వీరిద్దరి మధ్య నాలుగో వికెట్‌కు 76 పరుగుల కీలక భాగస్వామ్యం నమోదైంది. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, రసిఖ్ సలామ్ దార్ తలో వికెట్ పడగొట్టారు.



# ఆర్సీబీ వర్సెస్ కేకేఆర్... ఎట్టకేలకు ప్రారంభమైన మ్యాచ్

**కోల్‌కతా నైట్ రైడర్స్‌తో మ్యాచ్‌లో టాస్ గెలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు**

**వర్షం కారణంగా గంటన్నర ఆలస్యంగా ప్రారంభమైన మ్యాచ్**

**టాస్ నెగ్గి బౌలింగ్ ఎంచుకున్న ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్**

**ఆర్సీబీ జట్టులోకి వెంకటేశ్ అయ్యర్, జాకబ్ డఫీ**

**గాయం కారణంగా కేకేఆర్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి దూరం**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) మధ్య కీలక మ్యాచ్‌లో ఆర్సీబీ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. రాయ్‌పూర్‌లని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ స్టేడియంలో వర్షం, తడి మైదానం కారణంగా టాస్ గంటన్నర ఆలస్యంగా వేశారు. అయితే, ఓవర్ల కుదింపు ఏమీ లేకుండానే మ్యాచ్ ప్రారంభం కానుంది.ఈ మ్యాచ్‌లో గెలిస్తే ఆర్సీబీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుని, టాప్-2లో నిలిచే అవకాశాలను మెరుగుపరుచుకుంటుంది. మరోవైపు, వరుసగా నాలుగు విజయాలతో జోరు మీదున్న కేకేఆర్, ప్లేఆఫ్స్ రేసులో తమ ఆశలను సజీవంగా ఉంచుకోవాలంటే ఈ మ్యాచ్‌లో తప్పక గెలవాలి. టాస్ గెలిచిన అనంతరం ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ మాట్లాడుతూ, రొమారియో షెపర్డ్ స్థానంలో వెంకటేశ్ అయ్యర్, సుయాశ్ శర్మ స్థానంలో జాకబ్ డఫీ జట్టులోకి వచ్చినట్లు తెలిపారు. ఛేజింగ్‌లో ప్రత్యర్థిపై ఒత్తిడి పెట్టి విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానే మాట్లాడుతూ, తాము కూడా బౌలింగ్ చేయాలనే అనుకున్నట్లు చెప్పాడు. కీలక స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి చిన్న గాయం కారణంగా ఈ మ్యాచ్‌కు దూరం కాగా, అతని స్థానంలో సౌరభ్ దూబే అరంగేట్రం చేస్తున్నాడని వెల్లడించాడు.



# ఎస్ఆర్‌హెచ్‌కు డబుల్ షాక్.. భారీ ఓటమి.. కెప్టెన్ కమిన్స్‌కు జరిమానా!

**గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా కమిన్స్‌కు ఫైన్**

**ఎస్ఆర్‌హెచ్ కెప్టెన్‌కు రూ. 12 లక్షల జరిమానా విధించిన ఐపీఎల్**

**ఈ మ్యాచ్‌లో గుజరాత్ చేతిలో 82 పరుగుల భారీ తేడాతో ఓడిన సన్‌రైజర్స్**



గుజరాత్ పేసర్ల ధాటికి 86 పరుగులకే కుప్పకూలిన హైదరాబాద్ బ్యాటింగ్ లైనప్

సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) జట్టుకు గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రెట్టింపు ఎదురుదెబ్బ తగిలింది. ఒకవైపు ఐపీఎల్ చరిత్రలోనే తమ అతిపెద్ద ఓటమిని చవిచూడగా, మరోవైపు స్లో ఓవర్ రేట్ కారణంగా జట్టు కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌కు రూ. 12 లక్షల జరిమానా పడింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు నిర్దేశిత సమయంలో ఓవర్లు పూర్తి చేయలేకపోయింది.ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ప్రకారం ఈ సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్‌కు ఇది తొలి తప్పిదం కావడంతో కెప్టెన్ కమిన్స్‌కు రూ. 12 లక్షల జరిమానా విధిస్తున్నట్లు ఐపీఎల్ యాజమాన్యం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ జరిమానాతో ఓటమి బాధ మరింత పెరిగినట్లయింది.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్, సాయి సుదర్శన్ (61), వాషింగ్టన్ సుందర్ (50) అద్భుతమైన అర్ధ శతకాలతో 20 ఓవర్లలో 5 వికెట్లకు 168 పరుగులు చేసింది. క్యాన్సర్ పట్ల అవగాహన కోసం గుజరాత్ జట్టు ఈ మ్యాచ్‌లో ప్రత్యేకమైన లావెండర్ జెర్సీలతో బరిలోకి దిగడం విశేషం.169 పరుగుల లక్ష్య ఛేదనలో సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటింగ్ లైనప్ పేకమేడలా కుప్పకూలింది. హైదరాబాద్ ఇన్నింగ్స్ 14.5 ఓవర్లలో కేవలం 86 పరుగులకే ముగిసింది. ఈ ఘోర పరాజయంతో సన్‌రైజర్స్ నెట్ రన్ రేట్ (చీ==) గణనీయంగా దెబ్బతింది. జట్టు ఇంకా ప్లేఆఫ్ రేసులో ఉన్నప్పటికీ, టాప్-2లో స్థానం దక్కించుకోవాలంటే రాబోయే మ్యాచ్‌లలో తప్పక పుంజుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# ఐపీఎల్ అభిమానులకు అలర్ట్.. నకిలీ ఐపీఎల్ వెబ్‌సైట్ల జోరు.. డబ్బు, డేటా రెండూ చోరీ!

దేశవ్యాప్తంగా ఐపీఎల్ ఫీవర్ తారాస్థాయికి చేరుకుంటున్న వేళ, ఇదే అదునుగా సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. ఐపీఎల్ అభిమానుల బలహీనతలను ఆసరాగా చేసుకుని, వారిని మోసం చేసేందుకు 1,000కి పైగా నకిలీ వెబ్‌సైట్లను సృష్టించారు. టికెట్లు, ఉచిత స్ట్రీమింగ్ పేరుతో ఈ మోసాలకు పాల్పడుతున్నారని సైబర్ సెక్యూరిటీ సంస్థ క్లౌడ్‌సెక్ తన నివేదికలో వెల్లడించింది.క్లౌడ్‌సెక్ విశ్లేషణ ప్రకారం నకిలీ ఐపీఎల్ టికెట్లు అమ్మేందుకు 600కు పైగా ఫేక్ డొమైన్లు, ఉచితంగా మ్యాచ్ చూపిస్తామంటూ నమ్మించే 400కు పైగా నకిలీ స్ట్రీమింగ్ వెబ్‌సైట్లు ఆన్‌లైన్‌లో చురుకుగా ఉన్నాయి. ముఖ్యంగా కీలకమైన మ్యాచ్‌ల సమయంలో చివరి నిమిషంలో టికెట్ల కోసం లేదా ఉచిత స్ట్రీమింగ్ కోసం వెతికే అభిమానుల ఆతృతను నేరగాళ్లు లక్ష్యంగా చేసుకుంటున్నారని నివేదిక స్పష్టం చేసింది.

మోసం చేసే తీరు చాలా పక్కాగా..

ఈ నకిలీ వెబ్‌సైట్లను అచ్చం అసలు ప్లాట్‌ఫామ్‌ల మాదిరిగానే రూపొందిస్తున్నారు. అధికారిక లోగోలు, లేఅవుట్‌లు, బుకింగ్ విధానాలను కాపీ కొట్టి, అభిమానులను సులభంగా నమ్మిస్తున్నారు. సీట్లు ఎంచుకోమని, వ్యక్తిగత వివరాలు నమోదు చేయమని చెప్పి.. యూపీఐ (ఖూ×), కార్డులు లేదా క్యూఆర్ కోడ్‌ల ద్వారా డబ్బులు వసూలు చేస్తున్నారు. డబ్బులు చెల్లించాక, కొందరికి నకిలీ బుకింగ్ ఐడీ, క్యూఆర్ కోడ్‌లతో కూడిన ఫేక్ పీడీఎఫ్ టికెట్లను కూడా పంపిస్తున్నారు. తీరా స్టేడియం గేట్ల వద్దకు వెళ్లాక గానీ అది మోసమని బాధితులకు తెలియడం లేదు.“ఈ మోసాలు ఎంత పకడ్బందీగా మారాయంటే, నేరగాళ్లు కేవలం నకిలీ టికెట్లు అమ్మడమే కాదు.. బాధితుల డేటాను సేకరించి, దాన్ని భవిష్యత్తులో ఇతర మోసాలకు వాడుకోవడమో? లేదా అమ్ముకోవడమో? చేస్తున్నారు. మెటా పిక్సెల్ వంటి టూల్స్‌ను ఉపయోగించి తమ మోసపూరిత ప్రచారాలను ట్రాక్ చేస్తూ, వాటిని మరింత మెరుగుపరుచుకుంటున్నారు” అని క్లౌడ్‌సెక్ పరిశోధకుడు సౌరజీత్ మజుందర్ వివరించారు.

ఉచిత స్ట్రీమింగ్ వెబ్‌సైట్లతో మరో ముప్పు

నకిలీ టికెట్ల బెడద ఒకవైపు ఉంటే, “ఐపీఎల్ ఫ్రీ లైవ్ స్ట్రీమ్” వంటి పదాలతో సెర్చ్ చేసే వారిని లక్ష్యంగా చేసుకుని మరో రకమైన మోసానికి పాల్పడుతున్నారు. ఈ నకిలీ స్ట్రీమింగ్ వెబ్‌సైట్లు యూజర్ల ఫోన్లు, కంప్యూటర్లలోకి మాల్‌వేర్‌ను పంపేందుకు, అనుమానాస్పద లింకులకు దారి మళ్లించేందుకు, కీలకమైన పాస్‌వర్డ్‌లను దొంగిలించేందుకు గేట్‌వేలుగా పనిచేస్తున్నాయని నివేదిక హెచ్చరించింది. అందుకే ఐపీఎల్ అభిమానులు టికెట్లు కొనుగోలు చేయడానికి, మ్యాచ్‌లు చూడటానికి కేవలం అధికారిక, విశ్వసనీయమైన ప్లాట్‌ఫామ్‌లను మాత్రమే ఉపయోగించాలని నిపుణులు సూచిస్తున్నారు.



మన దునియా
RNI Number TTl TTl 2023/85680
మన అక్షరం - మన ప్రపంచం

## సిల్వర్ గౌనులో దేవకన్యలా ఊర్వశి రౌతేలా.. కేన్స్‌లో మరోసారి తన మార్క్ చూపిన బ్యూటీ!



ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 79వ ఎడిషన్ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఫ్రాన్స్‌లోని ఫ్రెంచ్ రివేరాలో మే 12 నుంచి 23 వరకు జరిగే ఈ వేడుకకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ, ఫ్యాషన్ ప్రముఖులు హాజరయ్యారు. అలియా భట్, డెమీ మూర్ వంటి తారలు ప్రారంభోత్సవంలో తమ స్టైల్‌తో ఆకట్టుకోగా, బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా తనదైన ప్రత్యేకమైన డ్రెస్సింగ్ స్టైల్‌తో రెడ్ కార్పెట్‌పై ప్రధాన ఆకర్షణగా నిలిచారు.ప్రారంభోత్సవం కోసం ఊర్వశి వియత్నాంకు చెందిన ఫ్యాషన్ లేబుల్ 'జోలీపోలీ' డిజైన్ చేసిన కస్టమ్ కౌచర్ గౌనును ఎంచుకున్నారు. లావెండర్ రంగు బేస్‌పై భారీ సిల్వర్ అలంకరణతో ఉన్న ఈ గౌను చూడగానే కట్టిపడేసింది. క్రిస్టల్స్, సీక్విన్స్, పూసలు, రాళ్ల వర్క్‌తో గౌను మొత్తం కేన్స్ లైట్ల వెలుగులో తళతళా మెరిసింది. మత్స్యకన్య ఆకారాన్ని పోలి ఉన్న ఈ గౌను ఆమె అందాన్ని రెట్టింపు చేసింది. ఈ డ్రెస్ ప్రత్యేకతల్లో కార్సెట్ తరహాలో ఉన్న బాడీస్ ఒకటి. గౌనుపై శిల్పం చెక్కినట్టుగా వెండి ఎంబ్రాయిడరీతో సున్నితమైన డిజైన్లు ఉన్నాయి. స్వీట్‌హార్ట్ నెక్లైన్‌తో పాటు భుజాల వద్ద ఉన్న అలంకరణలు డ్రెస్‌కు మరింత ఆకర్షణను తెచ్చిపెట్టాయి. పొడవైన కేప్ స్లీవ్స్, వాటికి వేలాడుతున్న క్రిస్టల్ టాసెల్స్... వెండి రెక్కలు తొడుక్కున్నట్టుగా ఆకర్షించాయి. "ఐసీ సిల్వర్" థీమ్‌కు తగ్గట్టుగానే ఊర్వశి ఆభరణాలను ధరించారు. స్టేట్‌మెంట్ చోకర్ నెక్లెస్, దానికి సరిపోయే చెవిపోగులు, బ్రేస్‌లెట్‌తో పాటు జుట్టు ముడి మధ్యలో పక్షి ఆకారంలో ఉన్న మాంగ్ టిక్కా తరహా తల ఆభరణం అందరి దృష్టినీ ఆకర్షించింది. గౌను మొత్తం ఒకే రంగులో ఉన్నప్పటికీ, ఆమె చేతిలో పట్టుకున్న రంగురంగుల రాళ్లు, అద్దాలతో పొదిగిన బాక్స్ క్లచ్ ప్రత్యేకంగా నిలిచింది. ఇక పూర్తి గ్లామ్ మేకప్‌తో ఊర్వశి మరింత ప్రకాశవంతంగా కనిపించారు. సిల్వర్ షిమ్మర్ ఐస్, నిగనిగలాడే పెదవులు, ముఖానికి ఫ్రేమ్‌లా ఉన్న హెయిర్‌స్టైల్‌తో తన లుక్‌ను పూర్తి చేశారు. మొత్తంగా తనదైన బోల్డ్, మాక్సిమలిస్ట్ రెడ్ కార్పెట్ స్టైల్‌ను ఊర్వశి మరోసారి కేన్స్‌లో ప్రదర్శించారు.

## త్రిష-సూర్య కొత్త చిత్రం 'కరుప్పు' ప్రత్యేక ప్రదర్శనలకు తమిళనాడులో అనుమతి

ప్రముఖ నటుడు సూర్య, త్రిష కృష్ణన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కరుప్పు'కు తమిళనాడు ప్రభుత్వం ప్రత్యేక ప్రదర్శనలకు అనుమతి ఇచ్చింది. మే 14న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న సందర్భంగా, మే 14, 15 తేదీల్లో స్పెషల్ షోలు వేసుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. చిత్ర నిర్మాతల అభ్యర్థన మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఉత్తర్వుల ప్రకారం, ఈ రెండు రోజులు ఉదయం 9 గంటల నుంచి మరుసటి రోజు తెల్లవారుజామున 2 గంటల వరకు థియేటర్లలో రోజుకు గరిష్టంగా ఐదు షోలు ప్రదర్శించుకోవచ్చు. ఈ ప్రత్యేక ప్రదర్శనల సమయంలో థియేటర్ల వద్ద భద్రతా జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ప్రభుత్వం థియేటర్ యాజమాన్యాలకు సూచించింది. ఆర్‌జే బాలాజీ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ డ్రామాను డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మించింది. ప్రత్యేక షోలకు అనుమతి ఇచ్చినందుకు తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు చిత్ర నిర్మాణ సంస్థ ధన్యవాదాలు తెలిపింది. సూర్య, త్రిష ప్రదాన పాత్రల్లో నటిస్తుండగా, బాలాజీ కీలక పాత్ర పోషించారు. తెలుగులో వీరభద్రుడు పేరుతో విడుదల కానుంది. కాగా, కొంత కాలంగా తమిళనాడులో ప్రత్యేక ప్రదర్సనలు లేవన్న సంగతి తెలిసిందే. చిత్ర పరిశ్రమకు చెందిన వ్యక్తి విజయ్ ముఖ్యమంత్రిగా ఉండటంతో స్పెషల్ షోలకు అనుమతి ఇస్తారని సినీ అభిమానులు ఆశించారు. అందరూ అనుకున్నట్లుగానే ప్రభుత్వం ప్రత్యేక ప్రదర్శనలకు అనుమతి ఇవ్వడంతో కోలీవుడ్ లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.






## ఐపీఎల్ ఎఫెక్ట్... సమంత 'మా ఇంటి బంగారం' రిలీజ్ డేట్ మారింది!

**వాయిదా పడ్డ సమంత 'మా ఇంటి బంగారం' చిత్రం**

**జూన్ 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల**

**ఐపీఎల్ సీజన్ కారణంగానే వాయిదా వేస్తున్నట్టు ప్రకటన**

**గన్‌తో ఉన్న సమంత కొత్త పోస్టర్‌ను విడుదల చేసిన చిత్ర బృందం**

స్టార్ హీరోయిన్ సమంత నటిస్తూ, నిర్మిస్తున్న చిత్రం 'మా ఇంటి బంగారం'. ఈ సినిమా కొత్త విడుదల తేదీని చిత్ర బృందం నేడు ప్రకటించింది. ముందుగా ప్రకటించిన ప్రకారం మే 15న కాకుండా, కొత్తగా జూన్ 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు బుధవారం నాడు గన్‌తో ఉన్న సమంత రగ్డ్ లుక్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు.ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2026 సీజన్ కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు చిత్ర నిర్మాణ సంస్థ ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ ఒక ప్రకటనలో తెలిపింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లోని ప్రేక్షకులు, సన్‌రైజర్స్ హైదరాబాద్ మద్దతుదారులు టోర్నమెంట్‌ను పూర్తిగా ఆస్వాదించడానికి అవకాశం కల్పించేందుకే సినిమాను వాయిదా వేస్తున్నట్టు వివరించింది. డిస్ట్రిబ్యూటర్ల అభ్యర్థన మేరకు ఐపీఎల్ వేడిని దృష్టిలో ఉంచుకుని ఈ మార్పు చేసినట్టు పేర్కొంది. 'ఓ బేబీ' తర్వాత నందిని రెడ్డి దర్శకత్వంలో సమంత నటిస్తున్న ఈ సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి. దీనికి రాజ్ నిడిమోరు క్రియేటర్‌గా వ్యవహరిస్తున్నారు. సమంత తన సొంత బ్యానర్ 'ట్రలాలా మూవింగ్ పిక్చర్స్' పై నిర్మాతగా మారి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండటం విశేషం. సంతోష్ నారాయణన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఫ్యామిలీ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో సమంత ఇంటెన్స్ యాక్షన్ సన్నివేశాల్లో నటించినట్టు తెలుస్తోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com